విద్యార్థులు లేక ప్రభుత్వ పాఠశాలలు వెలవెల

పట్టించుకోని అధికారులు

నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 20 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు సంఖ్య తగ్గుముఖం పడుతున్నది. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రైవేట్ పాఠశాలలు వెలియడంతో బోధనతో పాటు వసతి కల్పిస్తున్న గురుకులాలు అందుబాటులోకి రావడంతో సర్కారు బడి వైపు మొగ్గు చూపటం లేదు. ఈ క్రమంలో ఒక్క విద్యార్థి కూడా లేని అత్యధిక పాఠశాలలు సంగారెడ్డి జిల్లా నాగల్‌గిద్ద మండలం జిల్లాలోనే మొదటి స్థానంలో నిలుస్తున్నది అనడానికి సందేహం లేదు. రాష్ట్ర సరిహద్దు అయిన నాగల్‌గిద్ద మండలం ప్రజలు విద్యాపరంగా చైతన్యవంతం లేకపోవడంతో ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేక ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వలనే ప్రభుత్వ పాఠశాలలు ముతబడే దుస్థితి నెలకొందని పలువురు ఆరోపిస్తున్నారు. కొంత మంది ఉపాధ్యాయులు ఇతరా పనుల్లో నిమగ్నమై వంతుల వారీగా విధులకు హాజరవుతున్నారని విమర్శలున్నాయి. గురువారం గౌడ్‌గాం జన్వాడలో ఒక్క విద్యార్థి కూడా బడికి రాక పోవడంతో ఉపాధ్యాయురాలి ఒంటరిగా కూర్చొని వెళ్లి పోయారు. విద్యార్థులు సంఖ్య పెంచడనికి ప్రభుత్వం బడి బాట వంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా, విద్యార్థుల మాత్రం చేరడం లేదు. ఫలితంగా ప్రాథమిక బడులు మూతబడే స్థాయికి వచ్చింది. మారుమూల తండా ల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టి విద్యార్థులు పెంచే విధంగా కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

గౌడ్‌గాం జన్వాడలో విద్యార్థులు లేక ఒంటరిగా ఉన్న టీచర్

ఇరక్ పల్లి గ్రామం నుంచి ప్రైవేట్ పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు

అందరికీ అందుబాటులో ఉంటాం

కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎస్పీ రూపేశ్

మునిపల్లి, ఫిబ్రవరి 20 : మండలంలోని అంతారంలో ఇటీవల ఇద్దరు కొట్టుకున్న విషయంలో తండ్రిని కాపాడేందుకు వెళ్లి కూతురు మృతి చెందిన అలియా కుటుంబాన్ని ఎస్పీ రూపేశ్ గురువారం సందర్శించి అలియా బేగం మృతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా అలియా బేగం కుటుంబ సభ్యులతో ఎస్పీ మాట్లాడుతూ ఫిబ్రవరి 11న ఏం జరిగింది.. ఎందుకు గొడవ జరిగిందో ఇస్మాయిల్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఘర్షణ జరిగిన స్థలాన్ని పరిశీలించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఎవరు వచ్చిన మీ కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చిన ఫిబ్రవరి 11న ఏమి జరిగిందో అది మాత్రమే చెప్పాండి అని ఎస్పీ ఇస్మాయిల్‌కు చెప్పారు. మీ కుటుంబానికి ఎలాంటి సమస్య ఉన్న పోలీసుల దృష్టికి తీసుకురండి అని ఎస్పీ ఇస్మాయిల కుటుంబానికి భరోసా ఇచ్చారు. సంగారెడ్డి డీఎస్పీ సతయ్య గౌడ్, కొండాపూర్ సీఐ వెంకటేశం, మునిపల్లి ఎస్సై రాజేశ్ నాయక్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలి

అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ డిమాండ్

కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

మునిపల్లి, ఫిబ్రవరి 20 : నాలుగు రోజుల కింద దవాఖానలో చికిత్స పొందుతూ విషమించి మృతి చెందిన పదో తరగతి విద్యార్థిని అలియా బేగం (15) కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండి, ఇస్మాయిల్ కుటుంబంలో చదువుకున్న వారికి ఉద్యోగ ం కల్పించాలని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని అంతారంలో ఇస్మాయిల్ కుటుంబాన్ని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పరామర్శించారు. మునిపల్లి మండలంలోని అంతారంలో జరిగిన గొడవను పోలీసులు తక్షణమే పసిగట్టి గాయాలైన విద్యార్థిని మెరుగైన వైద్యం కోసం ముందే తరలిస్తే పదో తరగతి విద్యార్థి అలియా బేగం ప్రాణాలతో బయటపడేదని అన్నారు. గ్రామాల్లో పోలీసులు సరైన పెట్రోలింగ్ నిర్వహించకపోవడం వల్లనే అంతారం గ్రామంలో ఇలాంటి ఘటన చోటుచేసుకుందన్నారు. అనంతరం ఇస్మాయిల్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలి

మునిపల్లి, ఫిబ్రవరి 20 : మంత్రి దామోదర రాజనర్సింహ ఇలాకాలో ఇద్దరు వ్యక్తుల చేతుల్లో దెబ్బలు తిని చికిత్స పొందుతూ అంతారం గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థిని అలియా బేగం (15) మృతి చెంది ఐదు రోజులు గడుస్తున్నా, నేటికి మంత్రి స్పందించకపోవడంపై మండల వాసులు మంత్రి తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఫిబ్రవరి 11న మండలంలోని అంతారం గ్రామంలో ఇస్మాయిల్ అదే గ్రామానికి చెందిన వీరారెడ్డి, విజయ్‌రెడ్డి గొడవకు దిగి ఇస్మాయిల్‌ను రాళ్లతో కొడుతుంటే కూతురు అలియా బేగం మధ్యలోకి వెళ్లి అడ్డుపడే క్రమంలో బలంగా దెబ్బలు తగలడంతో చికిత్స పొందుతూ విషమించి ఈ నెల 16న మృతి చెందింది. తండ్రిని కొడుతున్న వారి దగ్గరకు వెళ్లి తన తండ్రిని కొటొద్దు కొటొద్దు .. అని తండ్రి కోసం పెట్టుకున్న కన్నీరు అంత ఇంత కాదు.. అంతారంలో జరిగిన ఘర్షణలో గాయపడి మృతి చెందిన అలియాబేగం కుటుంబానికి మంత్రి అండగా నిలవాలని కోరారు.

విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

అందోల్, ఫిబ్రవరి 20 : మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లిలో నూతనంగా నిర్మించిన మంజునాథస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో గురువారం మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు, నారాయణ, నాగభూషణం, మాజీ సర్పంచ్‌లు లింగాగౌడ్, కాళీదాస్ గౌడ్, సంగమేశ్వర్, నాయకులు చాపల వెంకటేశం, లక్ష్మణ్, దుర్గేశ్ పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం.. తల్లీ, బిడ్డ క్షేమం

వట్‌పల్లి, ఫిబ్రవరి 20 : మండల పరిధిలోని గొర్రెకల్ గ్రామానికి చెందిన అనిత గురువారం పురిటి నొప్పులు రాగా, కుటుంబ సభ్యులు అంబులెన్స్‌కు సమాచారాన్ని అందించారు. సిబ్బంది సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలిస్తున్న క్రమంలో నొప్పులు అధికమవడంతో అంబులెన్స్ సిబ్బంది ప్రసవం చేశారు. మగ పిల్లాడికి జన్మనిచ్చింది. తల్లీ, బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నరని, అనంతరం సంగారెడ్డి దవాఖానకు తరలించారు.

నర్సరీలో మొక్కల పెంపకాన్ని వేగవంతం చేయాలి

ఖాసీంపూర్‌లోని నర్సరీలో మొక్కల పెంపకాన్ని పరిశీలిస్తున్న డీఆర్డీఏ ఏపీడీ పూజ

జహీరాబాద్, ఫిబ్రవరి 20 : రానున్న వర్షకాలంలో మొక్కలు నాటేందుకు నర్సరీల పెంపకాన్ని వేగవంతం చేయాలని జిల్లా డీఆర్డీఏ ఏపీడీ పూజ సూచించారు. గురువారం జహీరాబాద్ మండలంలోని ఖాసీంపూర్‌లో ఉపాధి హామీ పథకం కింద కిలో మీటర్ దూరం వరకు కూలీలు చేపడుతున్న పర్మేషన్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని నర్సరీలో మొక్కల పెంపకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సరీల్లో ముందుగా బ్యాగుల్లో మట్టి నింపడాన్ని పూర్తి చేసి, విత్తనాలను నాటాలన్నారు. ప్రస్తుతం ఎండకాలం కావడంతో నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా గ్రీన్‌షేడ్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామాల్లోని ప్రధాన రోడ్లకు ఇరువైపులా నాటిన ఎవెన్యూ మొక్కలతో పాటు పలు చోట్ల ఎండిపోకుండా ప్రతి రోజు నీరు పోసి సంరక్షించాలన్నారు. ఆమె వెంట మండల ఈజీఎస్ ఏపీవో అశోక్‌కుమార్, ఉపాధి సిబ్బంది, కూలీలు ఉన్నారు.

హెటిరో పరిశ్రమలో అగ్ని ప్రమాదం

జిన్నారం ఫిబ్రవరి 20 : జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధికి చెందిన కాజిపల్లి పారిశ్రామికవాడలోనీ హెటిరో యూనిట్ 1 పరిశ్రమలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పరిశ్రమలోని హెచ్ బ్లాక్ ఏఎన్‌ఎఫ్‌డీ ఏరియాలో సంభవించిన అగ్ని ప్రమాదంలో ఇద్దరు కార్మికులు స్వల్పంగా గాయపడ్డారు. వెంటనే అప్రమత్తమైన యాజమాన్యం మంటలను అదుపు చేసి కార్మికులను దవాఖానకు తరలించారు. ఇదే పరిశ్రమలో 8 నెలల క్రితం అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన తెలిసిందే.

బ్యాంకర్లు విరివిగా రుణాలందించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, ట్రైనీ కలెక్టర్

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 20 : బ్యాంకర్లు ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలకు, స్వయం సహాయక సంఘాల మహిళలకు విరివిగా రుణాలను అందించాలని ట్రైనీ కలెక్టర్ మనోజ్ స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్ అధ్యక్షతన జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటీ (డీసీసీ), డీఎల్‌ఆర్సీ సమావేశం నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అన్ని రకాల రుణాల లక్ష్యాలను సకాలంలో పూర్తయ్యేలా చూడాలని బ్యాంకర్లను కోరారు. సమావేశంలో ఆర్బీఐ ఏజీఎం దేబోజిత్ బారువా, రీజినల్ మేనేజర్ సూర్యప్రకాశ్, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

టీఎస్ ఐపాస్‌కు భూములు పరిశీలించిన ఆర్డీవో

రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో రవీందర్ రెడ్డి

జిన్నారం ఫిబ్రవరి 20 : జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని అలీనగర్ గ్రామంలో ఆర్డీవో రవీందర్‌రెడ్డి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా సర్వే నెంబర్ 27లో గల ప్రభుత్వ భూములను తనిఖీ చేశారు. టీఎస్ ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపన కోసం భూములు కేటాయించాలనే పారిశ్రామికవేత్తల అభ్యర్థన మేరకు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వ భూముల రికార్డులను రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. భూములను సర్వే చేసి పరిశ్రమల స్థాపనకు అనువైన స్థలాన్ని కేటాయించే దిశగా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు సూచించగా, స్థానికులు ఈ భూములను తమకు కేటాయించాలని అధికారులను కలిసి విజ్ఞప్తి చేశారు. తహసీల్దార్ భిక్షపతి, ఆర్ఐ జయప్రకాశ్ నారాయణ, రెవెన్యూ సిబ్బంది, పారిశ్రామికవేత్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

మామిడిపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు విఠల్, నేతలు

రాయికోడ్, ఫిబ్రవరి 20 : గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు విఠల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మామిడిపల్లిలో మాజీ ఎంసీ డైరెక్టర్ మహబూబ్ పటేల్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విఠల్ మాట్లాడుతూ స్థానిక మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో, ఎంపీటీసీ స్థానాల్లో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రస్తుతం ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నేరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. సమావేశంలో మాజీ ఎఎంసీ డైరెక్టర్ మహబూబ్ పటేల్, నాయకులు బస్వరాజుపాటిల్, చంద్రశేఖర్, సలీమ్, మణిక్యం ఉన్నారు.

అక్రమ ఇసుక ఫిల్టర్లపై దాడులు

నక్కవాగు పరిధిలో నిర్వహిస్తున్న ఇసుక ఫిల్టర్లను పరిశీలిస్తున్న తహసీల్దార్ విజయలక్ష్మి

కంది, ఫిబ్రవరి 20 : కంది మండలంలో కొనసాగుతున్న అక్రమ ఇసుక ఫిల్టర్లపై గురువారం రెవెన్యూ అధికారులు దాడులు జరిపారు. మండల తహసీల్దార్ విజయలక్ష్మి సంగారెడ్డి రూరల్ పోలీసులతో కలిసి నక్కవాగు పరిధిలో నిర్వహిస్తున్న ఇసుక ఫిల్టర్లపై దాడులు జరిపారు. సమాచారం తెలుసుకున్న నిర్వాహకులు సామగ్రిని వదిలి పారిపోయారు. సంఘటన స్థలంలో ఉన్న ఒక హిటాచీ, రెండు ట్రాక్టర్లు, మూడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

భార్యను హతమార్చిన భర్త

కంగ్టి, ఫిబ్రవరి 20 : భార్యను గొడ్డలితో కిరాతకంగా నరికిచంపిన ఘటన సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం తుర్కవడగామలో చోటు చేసుకుంది. కంగ్టి ఎస్సై విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. తుర్కవడగామ గ్రామానికి చెందిన చంద్రమ్మ (45) కూలీ పనిచేసి కాలం వెల్లదీస్తుంది. బుధవారం అర్ధరాత్రి భర్త గుండప్ప మద్యం మత్తులో భార్య చంద్రమ్మతో గొడవ పెట్టుకున్నాడు. మాటమాట పెరగడంతో ఇంట్లో ఉన్న గొడ్డలితో భార్య చంద్రమ్మను అతికిరాతకంగా నరికి చంపాడు. ఈవిషయం గురువారం తెల్లవారుజామున ఇరుగుపొరుగువారికి తెలియడంతో వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించడంతో వెంటనే పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి గుండప్పను అదుపులోకి తీసుకున్నారు. కొన్నేండ్ల నుంచి వీరిద్దరి మధ్య తరుచూగొడవలు జరిగేవని గ్రామస్తులు తెలిపారు. చంద్రమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నారాయణఖేడ్ దవాఖానకు తరిలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

‘తారా’లో జిల్లా స్థాయి వర్క్‌షాప్

విద్యార్థులకు నైపుణ్యాలపై అవగాహన కల్పిస్తున్న రిసోర్స్ పర్సన్ మల్లేశం

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 20 : నైపుణ్యాల పెంపు ద్వారానే ఆర్థిక స్థిరత్వం ఏర్పడుతుందని స్థానిక తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నప్రసాద్ పేర్కొన్నారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక తారా ప్రభుత్వ కళాశాలలో ‘కాలేజ్ టూ కార్పొరేట్’ అనే అంశంపై జిల్లా స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్య అతిథిగా హాజరైన రిసోర్స్ పర్సన్ మల్లేశం మాట్లాడుతూ విద్యార్థులు ముందుగా తమ జీవిత లక్ష్యాలను నిర్ణయించుకొని, వాటిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. విద్యార్థులు ఏవిధంగా నైపుణ్యాలను పెంచుకోవాలో అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్వర్, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హెచ్ శ్రీనివాస్, జిల్లా యూత్ ఇన్‌చార్జి రాజ్‌కుమార్, రమణ, వివిధ డిగ్రీ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆందోళన

జహీరాబాద్ ఎల్ఐసీ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

జహీరాబాద్, ఫిబ్రవరి 20 : ఎల్ఐసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం జహీరాబాద్ పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయంలో ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. అఖిల భారతీయ బీమా ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు స్థానిక ఇన్సురెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎల్ఐసీ ఉద్యోగులు కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారతీయ బీమా ఉద్యోగుల సంఘాన్ని చట్టబద్ధత గుర్తింపు ఇవ్వాలన్నారు. ఎల్ఐసీ క్లాస్-3,4 ఉద్యోగ నియామకలు వెంటనే చేపట్టాలన్నారు. 1995లో ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం నియమించబడిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇన్సురెన్స్ ప్రీమియంపై విధిస్తున్న జీఎస్టీని వెంటనే రద్దు చేయాలన్నారు. నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలని, ఎల్ఐసీలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను వందశాతం చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసీలో జీవో 57ను అమలు పర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్సురెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు అశోక్, రాజశేఖర్, మాణయ్య, సాయిహరి, విష్ణు, మార్కండేయ, నర్సింహులు, జామున, మోహన్‌కృష్ణ, అలీమ్, మధుసుదన్, ఎల్ఐసీ ఏజెంట్లు తాజ్‌రెడ్డి, ప్రభుశంకర్, కిష్టన్న, సు భాష్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం

జహీరాబాద్, ఫిబ్రవరి 20 : జహీరాబాద్ పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. గురువారం హైదరాబాద్‌లోని ఐకాన్ క్యాన్సర్ సెంటర్ సహకారంతో జహీరాబాద్ పట్టణంలోని నీలం దవాఖాన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవ్‌రావు ప్రారంభించారు. అనంతరం వైద్యాధికారులు 1600 మంది రోగులకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులు పంపిణీ చేశారు. జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, పట్టణ సీఐ శివలింగం, ఎస్సై కాశీనాథ్, జహీరాబాద్ నీలం దవాఖాన మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మహ్మద్ నవాజ్ అలీ, ప్రముఖ సంఘ సేవకుడు అబ్దుల్ సమీర్ పాల్గొన్నారు.

నిమ్జ్ భూబాధితులకు పరిహారం

జహీరాబాద్ నిమ్జ్ ప్రాజెక్టు కార్యాలయంలో భూబాధిత రైతులతో మాట్లాడుతున్న నిమ్జ్ ప్రాజెక్టు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రాజు

జహీరాబాద్, ఫిబ్రవరి 20 : నిమ్జ్ ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న బాధిత రైతులకు జనరల్ అవార్డు కింద మెరుగైన పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నట్లు జహీరాబాద్ నిమ్జ్ ప్రాజెక్టు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రాజు అన్నారు. ఇటీవల న్యాల్‌కల్ మండలంలోని హద్నూర్, హుస్సేల్లి గ్రామాలకు చెందిన రైతులు సారవంతమైన భూములను నిమ్జ్ ప్రాజెక్టు ఇవ్వమని కలెక్టర్‌కు వినతి పత్రాలను అందజేశారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గురువారం స్థానిక పట్టణంలోని నిమ్జ్ ప్రాజెక్టు కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన నిమ్జ్ భూబాధిత రైతులతో సమావేశాన్ని నిర్వహించి, బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతర ఆయన మాట్లాడుతూ నిమ్జ్ ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న బాధిత రైతులకు జనరల్ అవార్డు కింద మెరుగైన పరిహారాన్ని అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులు ముందుకు వచ్చిన నిమ్జ్ ప్రాజెక్టుకు ఇస్తామంటే ప్రభుత్వ, పట్టా భూములకు ఎకరానికి రూ. 15 లక్షల పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. కోర్టుకు వెళ్లేందుకు అవకాశం ఉండదన్నారు. వచ్చే నెలలో జనరల్ అవార్డు ప్రకటించే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో నిమ్జ్ ప్రాజెక్టు అధికారులు, ఆయా గ్రామాలకు చెందిన బాధిత రైతులు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు

సదాశివపేట, ఫిబ్రవరి 20 : పదో తరగతి విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదివితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఎంఈవో శంకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంకటాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను ఆయన పరిశీలించారు. సబ్జెక్టుల్లో ఏదైనా సందేహాలు ఉంటే సబ్జెక్టు టీచర్ల ద్వారా నివృత్తి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పదో తరగతి పరీక్షలకు నెల రోజులే సమయం ఉన్నందున ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా విద్యార్థులకు తెలుగు, ఇంగ్లిషు చదవడం, రాయించడం, చతుర్విధ ప్రక్రియలు చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేశ్, జయంతి, సీఆర్పీ రాజేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో నలుగురు

కోహీర్, ఫిబ్రవరి 20 : మండలంలోని కవేలి జాతీయ రహదారిపై గురువారం పోలీసులు వాహన తనిఖీలను నిర్వహించారు. ఆటోలో అనుమానాస్పదంగా కనిపించిన డ్రైవర్ బహదూర్‌పురాకు చెందిన మహ్మద్ అయూబ్, మియాపూర్‌కు చెందిన మహ్మద్ ఖురేషీ, బాలాపూర్‌కు చెందిన ఆటో డ్రైవర్ గౌస్‌ఖాన్, ఆటో డ్రైవర్ అమీర్‌ఖాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆటోలో నుంచి చాకు, ఇనుప రాడ్డు, కట్టెలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సతీశ్ వర్మ వెల్లడించారు. తనిఖీలో పోలీసులు వెంకటేశం, సుధాకర్, శివరాం, ఓందేవ్, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు అర్చన ఎంపిక

అర్చన

కోహీర్, ఫిబ్రవరి 20 : మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన బెస్త అర్చన రాష్ట్ర కబడ్డీ జట్టుకు గురువారం ఎంపిక అయ్యింది. శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు వికారాబాద్‌లో నిర్వహించే తెలంగాణ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొననున్నారు. ఇంతకు ముందు మండల, జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చింది. దీంతో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఆమెను ఎంపిక చేశారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ ప్రకాశ్‌కుమార్, ప్రిన్సిపాల్ సునంద, పీఈటీ ప్రదీప్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

గీతం అధ్యాపకుడు రవి హనుమంత్‌కు డాక్టరేట్

రవి హనుమంతు

పటాన్‌చెరు, ఫిబ్రవరి 20 : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని టెక్నాలజీ విభాగం పరిశోధన విద్యార్థి, మెకానికల్ ఇంజినీరింగ్ అ ధ్యాపకుడు రవి హనుమంత్‌కు డాక్టరేట్‌కు అర్హత సాధించారు. వివిధ ఆపరేటింగ్ పరిమితులతో టెర్నరీ ఇంధనంగా ఉన్న ఆర్ సీసీఐ ఇంజిన్ ప్రవర్తన, ‘వ్యాయమ విశ్లేషణ పెరుగుదల’ అనే అంశంపై సిద్ధాంత వ్యా సాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ సీతారామయ్య గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీఆర్ శాస్త్రి, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ శ్రీనివాస్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు వినతి

రామచంద్రాపురం, ఫిబ్రవరి 20 : తెల్లాపూర్‌లోని రేడియల్ రోడ్డు-7 సర్కిల్‌లో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు ఆల్ పార్టీల నాయకులు గురువారం తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. రేడియల్ రోడ్డు-7 సర్కిల్‌లో విగ్రహం ఏర్పాటు కోసం అనుమతి ఇవ్వాలని వివిధ పార్టీల నేతలు కోరడంతో సంబంధిత అధికారులతో చర్చిస్తామని తెలిపారు. విగ్రహం ఏర్పాటుకు అందరూ సహకరించాలని కోరారు. నేతలు ప్రభాకర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, ఇం ద్రారెడ్డి, శ్రీశైలం, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, పాండు, తదితరులు ఉన్నారు.

పొగాకు నియంత్రణపై అవగాహన

సదాశివపేట, ఫిబ్రవరి 20 : పొగాకు వాడకం ఆరోగ్యానికి హానికరమని జిల్లా పొగాకు నియంత్రణ సూపర్‌వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం జాతీయ పొగాకు నియంత్రణలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీబీ కో-ఆర్డినేటర్ అరుణ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.


పొగాకు నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ఈదమ్మ,ఎల్లమ్మకు బోనాలు

రామచంద్రాపురం, ఫిబ్రవరి 20 : ఆర్సీపురం డివిజన్‌లోని వడ్డెర బస్తీలో ఉన్న ఈదమ్మ,ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గురువారం వడ్డెరలు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వడ్డెరులు అందరూ కలిసి ఆలయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వడ్డెర మహిళలందరూ అమ్మవార్లకు ప్రత్యేకంగా బోనాలు తీసుకువచ్చి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వేడుకలతో వడ్డెర బస్తీలో పండుగ వాతావరణం నెలకొంది. రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు లింగయ్య, కార్పొరేటర్ పుష్పానగేశ్, బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు ఆదర్శ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య తదితరులు అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవార్లను దర్శించుకున్న ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్

శివస్వాముల పాదయాత్ర

శ్రీశైలంలో కొలువుదీరిన మల్లికార్జున స్వామిని దర్శించుకొనేందుకు మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామ శివస్వాములు గురువారం పాదయాత్రను ప్రారంభించారు. అంతకుముందు గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ రమేశ్, వేమారెడ్డి, చేపట్టిన పాదయాత్రకు బీఆర్‌ఎస్ నాయకుడు నర్సింహులు వీడ్కోలు పలికారు. -కోహీర్, ఫిబ్రవరి 20

సేవాలాల్ మహరాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

చౌటకూర్, ఫిబ్రవరి 20 : గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతిని దేశ వ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు జైపాల్‌నాయక్ జైపాల్‌నాయక్ కోరారు. గురువారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలకు హాజరైన కేంద్ర మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. మాజీ జట్పీటీసీ సభ్యుడు రాజు రాథోడ్, నాయకులు రవీందర్, అకేష్ నాయక్, కిరణ్, మాలోత్ గోపి, తదితరులు ఉన్నారు.